ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 344 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 22 మార్చి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# దద్దరిల్లిన అసెంబ్లీ



### బడ్జెట్‌పై చర్చలో పరస్పర విమర్శలు
### హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు

హైదరాబాద్, మార్చి 21 (ప్రభాత ఉదయం): బడ్జెట్‌పై చర్చ సందర్భంగా విమర్శలు, ప్రతి విమర్శలు, సవాళ్లతో అసెంబ్లీ దద్దరిల్లింది. బడ్జెట్ చర్చలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన విమర్శలపై అధికార పార్టీ సభ్యులు ఘాటుగా సమర్పించారు. సిఎం భాషపై హరీష్ రావు ప్రతి విమర్శలు చేశారు. దీంతో సభలో లేని నాయకుడిపై విమర్శలు చేయడం సరికాదని స్పీకర్ ప్రసాదరావు సూచించారు. ఒకానొక సందర్భంలో చేసిన వ్యాఖ్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం దారుణమని మంత్రి శ్రీధర్ బాబు ఎదురుదాడి చేశారు. బిఆర్ఎస్ హయాంలో తమకు కనీసం ఐదు నిముషాలు కూడా మాట్లాడనిచ్చేవారు కాదని, ఇప్పటికే హరీష్ రావు రెండుగంటలకు పైగా మాట్లాడారని అన్నారు. సభా నాయకుడిని పట్టుకొని అజ్ఞానం అని మాట్లాడడం సరికాదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హితువు పలికారు. కాంగ్రెస్ వారికి బుద్ధిమాంద్యం ఉందని మాట్లాడడం సరికాదని, విజ్ఞులైతే స్పీకర్ చెప్పింది విని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై శాసన సభలో సాధారణ చర్చ సందర్భంగా హరీష్ రావుకు భట్టి కౌంటర్ ఇచ్చారు. ’సభాపతితో కూడా వాగ్వాదం చేయడం సరికాదు, మాకు బుద్ధి ఉందో మీకు ఉందో లెక్కలు వేసుకుని చెబుతాం, సభా నాయకుడు, ప్రభుత్వ పెద్దల గురించి సరైన భాష వాడాలని సూచించారు. బడ్జెట్ పరిధి దాటి అడ్డగోలుగా మాట్లాడడం సబబుకాదని భట్టి హెచ్చరించారు. ఇకపోతే అదేపనిగా కెసిఆర్‌ను విమర్శించడం మాని పాలనపై దృష్టి పెట్టాలని హరీష్ రావు అన్నారు. భారాస హయాంలో చేసిన మొత్తం అప్పు రూ.4.22 లక్షల కోట్లు అని హరీశ్‌రావు ..మిగతా 2లో



### రాజకీయ లబ్ధికోసమే
# హిందీ వివాదం

### హిందీ ఏ భాషకూ వ్యతిరేకం కాదు
### తమిళంలో మెడికల్, ఇంజనీరింగ్ విద్య మాలక్ష్యం
### కాశ్మీర్‌లో పరిస్థితులు దారికొస్తున్నాయి
### ఉగ్రవాద నిర్మూలనలో రాజీపడే ప్రసక్తి లేదు
### రాజ్యసభలో హోంమంత్రి అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 21 (ప్రభాత ఉదయం): రాజకీయంగా లబ్ధి పొందేందుకు, అవినీతిని దాచి పెట్టేందుకే కొన్ని పార్టీలు భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా దుయ్యబట్టారు. భాష పేరిట ఇప్పటికే దేశంలో చాలా వరకు విభజన వచ్చిందని, ఇకపై ఎంతమాత్రం జరగబోదని రాజ్యసభలో వ్యాఖ్యానించారు. దక్షిణాది భాషలకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకమని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అమిత్‌షా మండిపడ్డారు. అలాగైతే తాను గుజరాత్ నుంచి, నిర్మలా సీతారామన్ తమిళనాడు నుంచి ప్రభుత్వంలో మంత్రులుగా ఎలా వ్యవహరిస్తున్నామని ప్రశ్నించారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో ..మిగతా 2లో

### తెలంగాణ పరువును
# ఢిల్లీ బజారులో పెట్టారు
### మీరు.. మీ కుటుంబం కలసి రాష్ట్ర పరువు తీసారు
### మండలిలో కవితకు సీతక్క ఘాటు సమాధానం




హైదరాబాద్, మార్చి 21 (ప్రభాత ఉదయం): శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వర్సెస్ మంత్రి సీతక్క మధ్య మాటల యుద్ధం జరిగింది. ముఖ్యమంత్రి రాష్ట్రం పరువు తీస్తున్నారని కవిత చేసిన వ్యాఖ్యలకు మంత్రి సీతక్క ఘాటుగా స్పందించింది. రాష్ట్ర పరువు తీసింది ఎవరని ఎదురు ప్రశ్నించారు. మీ కుటుంబమే రాష్ట్ర పరువు తీసింది.. మాకు ఢిల్లీ వ్యాపారాలు తెలియవు.. ఢిల్లీ వ్యాపారాలతో రాష్ట్రం పరువు తీసింది మీరు, మీ కుటుంబం అని మండిపడింది. కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర.. కరప్షన్ కి కేర్ ఆఫ్ అడ్రస్ బీఆర్ఎస్.. మహిళలకు అడుగడుగున అన్యాయం చేసింది టీ–ఆర్ఎస్.. మొదటి ఐదు సంవత్సరాల్లో మంత్రి పదవిలో మహిళలు లేరు, మహిళా కమిషన్ కి సభ్యులు ..మిగతా 2లో



### తెలంగాణలో
# వడగళ్ల వానలు
### వాతావరణ కేంద్రం హెచ్చరిక

హైదరాబాద్, మార్చి 21 (ప్రభాత ఉదయం): తెలంగాణలోని పలు చోట్ల ఉరుములు మెరుపులు, వడగళ్లతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. ఆదివారం కొన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉండొచ్చని అంచనా వేసింది. కాకపోతే, ఈదురు గాలులు మాత్రం గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొంది. రాగల మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సామాన్యంగా ఉండడంతో పాటు– క్రమంగా పెరిగే అవకాశాలున్నాయని వాతావరణ కేంద్రం సంచాలకులు విడుదల ..మిగతా 2లో

### ఉగాది నుంచి తెల్లరేషన్‌కార్డుదారులకు
# సన్నబియ్యం



హైదరాబాద్, మార్చి 21 (ప్రభాత ఉదయం): రాష్ట్రంలోని తెల్ల రేషన్‌కార్డుదారులకు ఉగాది నుంచి రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నిబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజ అనంతరం సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తారని తెలిపారు. మటంపల్లి ఆలయంలో పంచాంగ శ్రావణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. కాగా రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీని మటంపల్లిలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఇందుకోసం స్థల ఎంపికకు చర్యలు తీసుకున్నామని, అన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు.


# రోడ్లపై హరీష్ రావు గొప్పలు

### బిఆర్ఎస్ హయాంలో గ్రామాలకు పెద్ద ఎత్తున రోడ్లు
### వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక పిల్లను ఇవ్వడం లేదన్న స్పీకర్
### దిమ్మతిరిగి షాక్‌కు గురైన హరీష్ రావు
### గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలకే రోడ్లు వేశారన్న కోమటిరెడ్డి



హైదరాబాద్,మార్చి21(ఆర్ఎన్ఎ): వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక, గ్రామాల్లో పిల్లలు ఇవ్వలేని దస్థితి ఉందని స్పీకర్ ప్రసాదరావు ముక్తసరిగా చేసిన వ్యాఖ్య..బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్ల గురించి మాట్లాడిన హరీష్ రావుకు షాక్ తగిలినట్లు అయ్యింది. బడ్జెట్ చర్చలో హరీష్ రావు మాట్లాడుతూ..బిఆర్ఎస్ హయాంలో ప్రతి గ్రామానికి, మండలానికి రోడ్డుల వేశామని అన్నారు. తమ ప్రభుత్వం గ్రామిణ రోడ్లకు అధికంగా ..మిగతా 2లో

# యాంకర్ శ్యామలకు హైకోర్టులో ఊరట
### అరెస్టేయొద్దంటూ పోలీసులకు ఆదేశాలు



హైదరాబాద్, మార్చి 21 (ప్రభాత ఉదయం): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, యాంకర్ శ్యామలకు తెలంగాణ హైకోర్టులో ఊరట దక్కింది.. బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేసినందుకు ఇటీవల హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో శ్యామలపై కేసు నమోదైన విషయం విదితమే.దీనిపై హైకోర్టును ఆశ్రయించారు శ్యామల.. తనపై నమోదైన ఎఫ్ఐఆర్ క్వాష్ చేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు.. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత.. శ్యామలను అరెస్టు చేయవద్దంటూ పోలీసులను ఆదేశించింది.. దీంతో, ఆమెకు బిగ్ రిలీఫ్ దక్కినట్టు– అయ్యింది.. ఇదే సమయంలో.. విచారణకు సహకరించాలని యాంకర్ శ్యామలను ఆదేశించింది హైకోర్టు.. సోమవారం నుండి పోలీసుల ఎదుట విచారణకు హాజరుకావాలని స్పష్టం చేసింది.. ఇక, నోటీ–సు ఇచ్చి విచారణ కొనసాగించవచ్చు అని తెలంగాణ హైకోర్టు పేర్కొంది.. కాగా, బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసినందుకు శ్యామలపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన విషయం విదితమే.. శ్యామలతో పాటు– బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన కేసులో సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కేసులు పెట్టారు పోలీసులు.. ఇప్పటికే ఈ కేసులో యాంకర్ విష్ణుప్రియ, రీతూచౌదరిని గురువారం రోజు పోలీసులు సుదీర్ఘంగా ప్రశ్నించిన విషయం విదితమే..



## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి21(ప్రభాత ఉదయం)పోగొట్టుకున్న ఫోన్‌ను బాధితుడికి గంటల వ్యవధిలోనే అప్పగించి ట్రాఫిక్ పోలీసులు శభాష్ అనిపించుకున్నారు. ధరూర్ మండలం నెట్టెంపాడు గ్రామానికి చెందిన బైక్ మెకానిక్ పరుషరాముడు శుక్రవారం గద్వాల కు వచ్చాడు. ఈ క్రమంలో బైక్ వెళ్లుతున్న ఆయన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఫోన్ పడిపోయింది. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు కు మోబైల్ దొరకడంతో పూర్తి వివరాలు సేకరించి ఫోన్ ఎవరిదో గుర్తించారు. బాధితుడికి ట్రాఫిక్ పోలీసులు పోన్ అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు, ట్రాఫిక్ పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు చేశారు.




## ప్రతి మహిళను నాయకత్వం కోసం శక్తివంతం చేయడమే మా లక్ష్యం

### శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం

కూకట్‌పల్లి, మార్చి 21 (ప్రభాత ఉదయం) మహిళలు రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నప్పుడే నిజమైన సమానత్వం, న్యాయం సాధించబడతాయని, ఇందిరా ఫెలోషిప్ తెలంగాణ కో ఆర్డినేటర్ విజయలక్ష్మి, మల్కాజిగిరి పార్లమెంట్ ఇందిరా ఫెలోషిప్ బూట్ క్యాంపు ఇందిరా ఫెలోషిప్ కన్వీనర్ విజయలక్ష్మి, రమణి రెడ్డి ఆధ్వర్యంలో బేగంపేట్ లోని తాతచారి నగర్ లో నిర్వహించిన జిల్లా స్థాయి బూట్ క్యాంప్ గొప్ప విజయాన్ని సాధించింది. బూట్ క్యాంపు కి ముఖ్య అతిధిగా విచ్చేసిన సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ కోట నీలిమ, శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం, జాతీయ పరిశోధనా అధిపతి హానికా రేషే ఏఐసీసీ, మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజానోళ్ళ లక్ష్మి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ హాజరు కావడం ద్వారా ఈ కార్యక్రమం మరింత సుసంపన్నమైంది. ఇందులో ప్రముఖ అతిథి ఆహ్వానితుల నుండి శక్తివంతమైన, ప్రేరణాత్మక ప్రసంగాలు చేసారు. సనత్ నగర్ నియోజకవర్గం ఇంచార్జి కోట నీలీమా తన మాటలతో హాజరైన వారిని ప్రేరేపించారు. శ్రీరంగం ఫౌండేషన్ సహ వ్యవస్థాపకురాలు ఇందు శ్రీరంగం మహిళలను శక్తివంతం చేయడం, మహిళలకు నిజమైన నాయకత్వం అనే తన అద్భుతమైన ప్రయాణాన్ని పంచుకున్నారు. సమాన హక్కులు మరియు యాజమాన్యం అనే ఆలోచన ఆధారంగా మహిళా కేంద్రీకృత రాజకీయాలను బలోపేతం చేయడం, అట్టడుగు స్థాయి మహిళా రాజకీయ నాయకులను సృష్టించడం శక్తి అభియాన్ లక్ష్యం అని అన్నారు. ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి ఈ కార్యక్రమానికి మద్దతు ఇవ్వడంలో ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు. వారి సమిష్టి కృషి ఈ కార్యక్రమాన్ని పాల్గొన్న వారందరికీ చిరస్మరణీయమైన, ప్రభావవంతమైన అనుభవంగా మార్చింది. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా బ్లాక్ అధ్యక్షురాళ్లు, డివిజన్ మహిళా అధ్యక్షులురాళ్లు కృష్ణవేణి, రాధ, రజిత, జోజమ్మ, చంద్రకళ, జ్యోతి, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దద్దరిల్లిన అసెంబ్లీ

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని పదే పదే చెప్పవద్దని.. భారాసపై కోపంతో అప్పుల లెక్క ఎక్కువ చేసి చూపొద్దని కోరారు. ఇది అవాస్తవిక బడ్జెట్.. గాలి మేడల బడ్జెట్ అని తీవ్రంగా విమర్శించారు.కృష్ణా నదీ జలాలపై ఈ బడ్జెట్‌లోనే చర్చ పెట్టాలి. మీ నిర్వాకం వల్ల ఈ ఏడాది 34 శాతం వాడాల్సిన నీళ్లలో.. 24 శాతమే వాడారు. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పంటలు ఎండుతున్నాయి. నీటిని రాబట్టడంలో ప్రభుత్వం ఎలా విఫలమైందో చర్చించాలి. తెలంగాణకు వరంగా ఉన్న సెక్షన్3ని భారాస సాధించింది. ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలి. తెలంగాణకు న్యాయబద్ధమైన 575 టీ-ఎంసీలను రాబట్టాలని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అప్పు రూ. 8.6 లక్షల కోట్లు-గా ఉందని భాజపా శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. రోజుకు రూ. 1700 కోట్లకుపైగా కాంగ్రెస్ సర్కారు అప్పు చేస్తోందని విమర్శించారు. బడ్జెట్‌పై శాసనసభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిమిషానికి రూ.కోటికిపైగా కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేస్తోంది. రాష్ట్రంలో ఒక్కో వ్యక్తిపై రుణభారం రూ. 2.27 లక్షలుగా ఉంది. పెద్ద ఎత్తున రుణాలుంటే తెలంగాణ ఎలా అభివృద్ధి చెందుతుందో చెప్పాలి. యూపీఏ కంటే ఎన్డీఏ హయాంలో ఆర్థిక సంఘం నిధులు పెరిగాయి. యూపీఏ హయాంలో రాష్ట్రాలకు కేంద్ర పన్నుల్లో 32 శాతం వాటా ఉండేది. అప్పుడు కేంద్ర పన్నుల్లో వాటా 2-3 శాతం కూడా పెంచలేదు. మోదీ ప్రభుత్వం వచ్చాక కేంద్ర పన్నుల్లో వాటా 10 శాతం పెంచి 42 శాతం చేశారు. పన్నుల్లో వాటా పెంచాక కూడా కేంద్రాన్ని విమర్శించడం సరికాదని ఆయన అన్నారు.

## తెలంగాణలో వడగళ్ల వానలు

మొదటి పేజీ తరువాయి...

చేసిన ప్రకటనలో తెలిపారు. ఇకపోతే ఎండలు మండిపోతున్న వేళ తెలంగాణలోని పలు జిల్లాల్లో అకాల వర్షం అకాల కురిసింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్‌లలో పలుచోట్ల వర్షం కురవగా.. మరికొన్నిచోట్ల వడగళ్లతో పడిన వానలకు పంటలు దెబ్బతిన్నాయి. నిజామాబాద్ జిల్లాలో ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో వర్షం కురిసింది. ధర్పల్లిలోని వాడి గ్రామంలో వడగళ్ల వానకు వరిధాన్యం నేలరాలింది. మెదక్ పట్టణంలోని జంబికుంట వీధిలో ఓ ఇంటిపై పిడుగు పడింది. దీంతో సిద్ధయ్య అనే వ్యక్తి ఇంట్లో సామగ్రి ధ్వంసమైంది. ఆ సమయంలో మనుషులు ఎవరూ ఇంట్లో లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. కరీంనగర్‌లోని చొప్పదండి మార్కెట్లో మొక్కజొన్న తడిసిపోయింది. మెదక్ పట్టణం, మెదక్, పాపన్నపేట మండలాల్లో ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి మామిడికాయలు నేలారాలాయి. సిద్ధిపేట జిల్లాలో దుబ్బాక, మిర్దొడ్డి, తొగుట మండలాల్లో వర్షం కురిసింది.

# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలు

## పరిమితికి మించి వైద్యం చేస్తున్న ఆర్‌ఎంపీలు.. అధికారులు దాడులు నిర్వహించినా మారని తీరు

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి21(ప్రభాత ఉదయం)కొత్త కొత్త వైద్యం నేర్చుకున్న కొందరు ఆర్‌ఎంపీ, పిఎంపీ లు సైతం పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు. నిబంధనలు పాటించకుండా ప్రజల అమాయకత్వాన్ని ఆర్‌ఎంపీలు ఆసరాగా తీసుకుని, గ్రామ స్థాయి నుంచి పట్టణ ప్రాంతాల వరకు వందల సంఖ్యలో ఆర్‌ఎంపీలు, పీఎంపీలు వైద్యులు పుట్టుకొస్తున్నారు. ఎలాంటి విద్యార్హత లేకున్నా ఆర్‌ఎంపీ, పీఎంపీలుగా చెలామణి అవుతున్నారు. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాల్సిన ఆర్‌ఎంపీ, పీఎంపీలు ఎంబీబీఎస్ వైద్యుల కన్నా ఎక్కువగా వైద్యం చేసేస్తున్నారు. ఇలా చేయడం నేరమని తెలిసినప్పటికీ.. ఏమవుతుందిలే అనే ధీమాతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వీరి ఆగడాలను కట్టడి చేయాల్సిన ఆరోగ్య శాఖ చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేవలం ప్రాథమిక చికిత్స అందించాల్సిన ఆర్‌ఎంపీ, పిఎంపి వైద్యులే ఇంజక్షన్లు, గ్లూకోజ్, యాంటీబయాటిక్స్ ఇస్తూ డబ్బులు రోగాల బారిన పడిన ప్రజల నుంచి ఇష్టారీతిన డబ్బులు దండుకుంటున్నారు. రెండు, మూడు రోజుల తర్వాత కూడా వ్యాధి నయం కానీ పక్షంలో రోగిని ప్రైవేటు ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఆర్‌ఎంపీ, పీఎంపీల పై డిఎంహెచ్‌ఓ అధికారులు దాడులు నిర్వహించి సీజ్ చేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. అధికారుల అండదండలతో అనుమతులు తెచ్చుకొని యాదావిధిగా తమ దందాను కొనసాగించడం కొసమెరుపు.



### నిబంధనలు ఇలా..

ప్రభుత్వ నిబంధన ప్రకారం ఆర్‌ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి. ఎలాంటి ఇంజెక్షన్లు ఇవ్వకూడదు. ఎవరైనా జ్వరంతో బాధపడుతూ వస్తే సాధారణ మాత్రలే ఇవ్వాలి. తీవ్రత ఎక్కువగా ఉంటే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సిఫార్సు చేయాలి. కొందరు ఆర్‌ఎంపీలు తమ పరిధి దాటి చికిత్సలు చేస్తున్నారు. ప్రతి సమస్యకు ఇంజక్షన్ ఇచ్చేస్తున్నారు. ఎక్కువ మోతాదులో యాంటీబయోటిక్స్, స్థిరాయిడ్స్ వంటివి సూచిస్తున్నారు. వీటివల్ల రోగ నిరోధక శక్తిపై ప్రభావం చూపుతోంది. గర్భిణులు, చిన్న పిల్లలకు ఎలాంటి చికిత్స చేయకూడదు. అయిన కూడా పరిమితికి మించి వైద్యం అందిస్తున్నారు. కొందరు ఫార్మసీ సర్టిఫికెట్లు దగ్గర ఉంచుకుని మందుల దుకాణాలు నిర్వహించడం కూడా నిబంధనలకు విరుద్ధమే.

### జిల్లా వైద్యాధికారుల అరకొర దాడులు..

జిల్లాలో ఫిర్యాదులు అందినప్పుడు జిల్లా వైద్యాధికారులు అప్పుడప్పుడు జిల్లాలోని పలు ఆర్‌ఎంపీ డాక్టర్ లకు సంబంధించిన ప్రాథమిక చికిత్స కేంద్రాలపై దాడులు నిర్వహిస్తున్నారు. పరిమితికి మించి వైద్యం అందిస్తున్న వారికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు అనంతరం ఆర్‌ఎంపీ డాక్టర్లు తమకేమీ పట్టనట్లుగా వారి వైద్యం కొనసాగిస్తున్నారు.

### చర్యలు తీసుకొంటాం: డాక్టర్ ఎస్.కె. సిద్దప్ప, డీఎంహెచ్‌ఓ, జోగులాంబ గద్వాల జిల్లా

ఆర్‌ఎంపీలు ఇష్టానుసారంగా వైద్యం చేయకూడదు. ప్రథమ చికిత్స వరకు మాత్రమే పరిమితం చేసుకోవాలి. ఇంజక్షన్‌లు వేయడం, సైలెన్‌లు పెట్టడం, ఆపరేషన్లు చేయడం చేస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయి. ప్రజలు ప్రభుత్వాసుపత్రుల్లో అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలి. ఆర్‌ఎంపీలపై పలు ఫిర్యాదులు వస్తున్నాయి, తనిఖీ చేసి చర్యలు తీసుకుంటాం.

## రాజకీయ లబ్దికోసమే హిందీ వివాదం


మొదటి పేజీ తరువాయి...

అందించాలని తమిళనాడు ప్రభుత్వానికి గత రెండేళ్లుగా కోరుతున్నా. దానివల్ల మీ ఆర్థిక ప్రయోజనాలు నెరవేరవని భయపడుతున్నారని డిఎంకెకు చురకలంటించారు. మేం అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజినీరింగ్ విద్యను తమిళ భాషలోనే అందిస్తాంమని అమిత్‌షా అన్నారు. తమిళనాడు అసెంబ్లీకి వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. హిందీ ఏ భాషకూ పోటీ కాదని, అన్ని భాషలకూ సోదర భాష అని పేర్కొనారు. ఈ మేరకు రాజ్యసభలో ఆయన వివిధ అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య జాతీయ విద్యావిధానం, త్రిభాష అంశంపై వివాదం నెలకొన్న వేళ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొన్ని పార్టీలు తమ సొంత రాజకీయ ప్రయోజనాల కోసం భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయి. వారి అవినీతిని దాచుకునే ప్రయత్నిస్తున్నాయి. దేశంలోని అన్ని భాషలూ దేశానికి ఓ నిధి లాంటిది. హిందీ కూడా ఇతర భాషలకు సోదర భాషే అని అమిత్ షా అన్నారు. భాష పేరిట విభజన తీసుకొచ్చేందుకు చేపట్టే చర్యలేవీ ఫలించవన్నారు. మోదీ ప్రభుత్వం రాజ్యభాషా విభాగాన్ని ఏర్పాటు- చేసిందని చేశారు. తెలుగు, తమిళం, పంజాబీ, అస్సామీ.. ఇలా అన్ని భాషలనూ ప్రాచుర్యం కల్పించడం దీని ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఇకపోతే ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరి అనుసరిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. కశ్మీర్‌లో ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని, అక్కడి యువకులు ఉద్యోగాలు చేసుకుంటు-న్నారని తెలిపారు. సినిమాహాళ్లు నిండుతున్నాయని వెల్లడించారు. గత ప్రభుత్వాల పనితీరుపై మండిపడ్డారు. అవి ఉగ్రవాదుల పట్ల మెతకవైఖరి అనుసరించాయని దుయ్యబట్టారు. జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలోని ఉగ్రవాదం, తీవ్రవాదం దేశ వృద్ధికి ఆటంకాలు. వాటి వల్ల 92వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మోదీ ప్రభుత్వ పాలనలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతం తగ్గాయి. ఉగ్రఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా 'ఒకే రాజ్యాంగం- ఒకే జెండా' అనే రాజ్యాంగ నిర్మాతల కలను మోదీ ప్రభుత్వం నెరవేర్చింది. ఇప్పుడు కశ్మీర్‌లో సాయంత్రం పూట కూడా సినిమాహాళ్లు తెరిచే ఉంటు-న్నాయి. జీ20 సమావేశాలు జరిగాయి. 2019 నుంచి 2024 వరకు అక్కడి యువతకు 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య, పెట్టు-బడులు పెరిగాయన్నారు. ఉరి, పుల్వామా ఘటనలు జరిగిన రోజుల వ్యవధిలో మెరుపు దాడులు, వైమానిక దాడులు చేసిన ఈ ప్రభుత్వం పాకిస్థాన్‌కు గట్టి బదులిచ్చింది. అలాగే మార్చి 31, 2026 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమవుతుంది. రాజకీయ భావజాలం మద్దతున్న ఉగ్రవాదాన్ని విస్తరించకుండా అడ్డుకుంటాం. అలాగే రూ. 1.25 లక్షల కోట్ల విలువైన డ్రగ్స్‌ను సీజ్ చేశామని కేంద్రహోంశాఖ పనితీరుపై చర్చ సందర్భంగా అమిత్ షా వెల్లడించారు.

## రోడ్లపై హరీష్ రావు గొప్పలు

మొదటి పేజీ తరువాయి...

ఖర్చుచేసిందని అన్నారు. దీనికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధీటుగా జవాబిచ్చారు. గజ్వేల్, సిరిసిల్ల, సిద్దపేట తప్ప రాష్ట్రంలో ఎక్కడా రోడ్లు వేయలేదన్నారు. కాంగ్రెస్ హయాంలో వేసినవే తప్ప పదేళ్లలో ఎక్కడా లేవన్నారు. అలాగే ఈ మూడు నియోజకవర్గాల కోసం అన్ని నిధులను వాడారని దుయ్యబట్టారు. ఇదే సందర్భంలో స్పీకర్ ప్రసాదరావు జోక్యం చేసుకుని..వికారాబాద్ జిల్లాలో రోడ్లులేక పిల్లలకు పెళ్లిళ్లు కావడం లేదని ముక్తసరిగా అన్నారు. ఈంతో హరీష్ రావుకు దిమ్మతిరిగినంత పనయ్యింది. రోడ్లపై మరోరోజు చర్చకు సిద్ధమని చెప్పి తప్పించుకున్నారు. అంతకుముందు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ...గ్రామీణ రోడ్లు, రాష్ట్ర రహదారులకు టోల్ విధించే ఆలోచన లేదని తెలిపారు. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన 40 శాతం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. వారికి ఆరు నెలలు లేదా మూడు నెలలకు చెల్లిస్తామన్నారు. ప్రతి గ్రామం నుంచి మండలానికి డబుల్ రోడ్లు వేయిస్తామని తెలిపారు. భారాస హయాంలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌కే రోడ్లు వేశారని చెప్పారు. ఆ మూడు



చోట్ల రోడ్లకు చివరికి సింగరేణి నిధులు కూడా వాడారని పేర్కొన్నారు. ఛాలెంజ్ చేస్తున్నా.. రాష్ట్రమంతా తిరిగి చూద్దామా అని హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. కోమటిరెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు హరీశ్‌రావు తెలిపారు. భారాస హయాంలో ఆర్‌అండ్‌బీ పనుల గురించి లెక్కలు తీద్దామన్నారు. రోడ్ల గురించి ఒకరోజు ప్రత్యేకంగా చర్చిద్దామని హరీష్ చెప్పారు.

## తెలంగాణ పరువును ఢిల్లీ బజారులో పెట్టారు

మొదటి పేజీ తరువాయి...

లేరు.. మహిళలు పొదుపు చేసుకున్న 1800 కోట్ల అభయ హస్తం నిధులు ఇవ్వలేదు.. పావలా వడ్డీ ఇవ్వలేదు.. మహిళ సంఘాలకు ఇవ్వాల్సిన రూ. 3700 కోట్ల వడ్డీలు చెల్లించలేదు అని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేసారు. తెలంగాణను మీరు సస్యశ్యామలం చేస్తే, రైతులు ఎందుకు ఇబ్బందులు పడ్డారని మంత్రి సీతక్క ప్రశ్నించింది. మేము పంట కాలువలు మూసివేసినట్లు-గా టీ-ఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుంది.. బీఆర్ఎస్ పార్టీ డీఎన్ఏ లోనే కరప్షన్ ఉంది.. ఇష్టానుసారంగా ఎస్టిమేషన్స్ పెంచి దోచుకుతున్నారు.. మీరు నోటిఫికేషన్లు ఇస్తే నియామకాలను ఎవరు అడ్డుకున్నారు అని అడిగారు. మీరు చేయలేని ఉద్యోగాల భర్తీ మేం చేస్తున్నాం.. 59 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం.. మీరు అన్ని చేస్తే ప్రజలు ఎందుకు ఓడిస్తారు.. టీ-ఆర్ఎస్ పెద్దలు ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలిపింది. మీరు బంఫర్ మెజారిటీ-తో అధికారంలోకి రాలేదు.. మీరు మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు 63 సీట్లతో వచ్చారు అని తెలిపింది. మేము 65 సీట్లతో అధికారులకు వచ్చాం.. 10 ఏళ్లలో ఎన్ని ఇండ్లు ఇచ్చారని అడిగింది. ప్రజలకు ఇండ్లు ఇవ్వలేదు కాబట్టి మిమ్మల్ని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారు.. మేము వచ్చి 15 నెలలు అయింది.. అప్పుడే అన్ని కావాలన్నట్టు-గా అక్కసు వేల కక్కుతున్నారు అని మండిపడింది. అయితే, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు దేశం కోసం ప్రాణాలు అర్పించారు.. వారి పేరు స్కీమ్స్ కి పెడితే ఎందుకంత కడుపు మంట అని ఎమ్మెల్సీ కవితను మంత్రి సీతక్క ప్రశ్నించింది. మీరు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇవ్వలేదు.. ఎన్నో హామీలు తుంగలో తొక్కారు.. రాష్ట్రం పరువు తీసింది మీరే.. తప్పుడు ప్రచారం చేయొద్దు.. ఎఫ్ఆర్బీఎం నిబంధనలకు విరుద్ధంగా అప్పల కోసమే కార్పొరేషన్లను ఏర్పాటు- చేశారు.. మీరు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు.



## తొలి ప్రయత్నంలోనే రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన బచ్చోడు గ్రామ యువతి

పాలేరు మార్చి 21 (ప్రభాత ఉదయం) ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామ విద్యార్థిని ఆమంచి భౌమి ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలలో విడుదల చేసిన ఫలితాల్లో రెండు ఉద్యోగాలు సాధించింది. హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న వారిలో తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామ విద్యార్థిని ఆమంచి భౌమి ఉన్నారు, తండ్రి స్వర్గీయ ఆమంచి శ్రీనివాసరావు, తల్లి ఆమంచి స్వప్న కూతురు. ఈమె చిన్నతనంలోనే రెండవ సంవత్సరములోనే తండ్రి గుండెపోటుతో మరణించారు. తాతయ్య ఆమంచి వెంకన్న , నానమ్మ ఆమంచి నాగలక్ష్మి, తల్లి స్వప్న వద్ద పెరిగినారు. చిన్నతనము నుండి కష్టపడి చదివి ఏడవ తరగతి వరకు దమ్మాయిగూడెం స్కూల్ లో 10వ తరగతి వరకు ఖమ్మం నిర్మల హృదయ హై స్కూల్ లో చదివి హైదరాబాద్‌లో సివిల్ ఇంజనీరింగ్‌లో పాలిటెక్నిక్ డిప్లమా, బీటెక్ ఉత్తీర్ణురాలు అయ్యింది. డిప్లమాలో 95 శాతం మార్కులతో, బీటెక్ లో గోల్డ్ మెడల్ పొందినారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం, డిజిపిఎస్సి నిర్వహించిన పోటీ పరీక్షలలో కష్టపడి చదివి పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ నందు మిషన్ భగీరథలో ఏఇగా నియామకము పొందినారు. అలాగే మున్సిపల్ అండ్ టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ నందు టిపిబిఓగా కూడా నియామకము పొందినారు. ఈమె పెదనాన్న ఆమంచి సత్యనారాయణ ప్రభుత్వ టీచర్ గా, చిన్న నాన్న ఆమంచి నాగేశ్వరరావు ఉస్మానియా విశ్వవిద్యాలయం లో జువాలజీ డిపార్ట్మెంట్ లో ప్రొఫెసర్ గా పనిచేయుచున్నారు. వారి ప్రోత్సాహంతోనే ఈమె చిన్నప్పటి నుంచి కష్టపడి చదివి ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. రెండు ప్రభుత్వఉద్యోగాలు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, మిత్రులు మరియు గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షునిగా బండారి శంకర్



బుద్వేల్, మార్చి21(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ - 2025 అధ్యక్షునిగా శివరాంపల్లి నివాసి, గుడిమల్కాపూర్ పూల మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఉన్న బండారి శంకర్ నియమితులైనారు. శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వ్యవస్థాపక అధ్యక్షులు కె. క్రిష్ణమాచారి, మాజీ అధ్యక్షులు డి.సత్యనారాయణ ముదిరాజ్, కె.యాదయ్య ముదిరాజ్, ఆడికె అర్జున్, బంగీ శ్రీనివాస్, కె. రఘు గౌడ్ ల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో బండారి శంకర్ ను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా రాజేంద్రనగర్ కు చెందిన ముడిమాల శ్రీకాంత్ ముదిరాజ్, కోశాధికారిగా బుద్వేల్ కు చెందిన వుంజాల శ్రీనివాస్ గౌడ్, ఉప కోశాధికారిగా వర్కాల చందు, మీడియా సెల్ కన్వీనర్ గా బుడిగెల బాబురావు లు నియమితులైనారు.

# రాజేంద్రనగర్ సర్కిల్ లో మొదటి రోజు 10వ తరగతి పరీక్షలు రాసిన 4,983 మంది విద్యార్థులు



10వ తరగతి పరీక్షల సందర్భంగా రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తనిఖీలు నిర్వహించడానికి వచ్చిన రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, డీఈఓ పి. సుశీంద్ర రావు





హైదర్ గూడ టైనీ స్కాలర్ హై స్కూల్ వద్ద పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థులు

బుద్వేల్, మార్చి21(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని 22 పరీక్షా కేంద్రాలలో శుక్రవారం 4,983 మంది 10వ తరగతి రెగ్యూలర్ విద్యార్థులు పరీక్షలు రాశారు. మొత్తం 5,004 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా వారిలో 21మంది విద్యార్థులు పరీక్షలకు గైరాహజరు అయ్యారు. ఏవీఎం హై స్కూల్, బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 20 మ ంది ప్రైవేటు విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయాల్సి ఉండగా వారిలో 16మంది పరీక్షలు రాశారు. నలుగురు విద్యార్థులు గైరాహజరు అయ్యినట్లు విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. రాజేం ద్రనగర్ ప్రభుత్వ ఉ న్నత పాఠశాల ను రంగారెడ్డి జిల్లా కలెక్టర్, డీఈఓ లు సి. నారాయణరెడ్డి, పి.సుశీంద్రరావు లు తనిఖీ లు చేశారు.



హిమాయత్ సాగర్ చెరువులో పరివాహక ప్రాంతాల నుండి చేరుతున్న డ్రైనేజీ నీటిని చూపిస్తున్న బి ఆర్ ఎస్ రాజేంద్రనగర్ ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డి

## హిమాయత్ సాగర్ చెరువులో కాలుష్య జలాల నివారణ చర్యలు ఏవి?

### బిఆర్ఎస్ రాజేంద్రనగర్ ఇన్చార్జ్ పి కార్తీక్ రెడ్డి

రాజేంద్రనగర్, మార్చి 21(ప్రభాత ఉదయం) జంట నగరాలకు తాగునీరు అందించే హిమాయత్ సాగర్ చెరువులో కాలుష్య నివారణ చర్యలు ఎక్కడ ఉన్నాయని భారత్ రాష్ట్ర సమితి రాజేంద్రనగర్ ఇన్చార్జ్ పి కార్తీక్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం హిమాయత్ సాగర్ చెరువులో కాలుష్య జలాలు కలుస్తున్న ప్రాంతాన్ని సందర్శించి ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ... హైడ్రా పేరుతో సామాన్యుల ఇళ్లను కూలుస్తున్న హైడ్రా కమిషనర్ జంట నగరాలకు మంచినీరు అందించే జంట జలాశయాల కబ్జాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చారిత్రాత్మక హిమాయత్ సాగర్ స, గండిపేట జలాశయాల పరివాహక ప్రాంతాలలో ప్రాంతాలలో విచ్చలవిడిగా కాలుష్య జలాలు కలుస్తున్న ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ప్రధానంగా శంషాబాద్ ప్రాంతం నుండి హిమాయత్ సాగర్ చెరువులో కాలుష్య జలాలు పెద్ద మొత్తంలో వరద వచ్చి చేరుతున్నాయని వాటిని నగర ప్రజలకు తాగునీరు అందించి అనారోగ్యాల పాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం సిద్ధి నీటిని అందిస్తామని చెప్తున్నా క్షేత్ర స్థాయిలో జలమండలి అధికారులు పట్టించుకోవటం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. కాలుష్య జలాలు జంట జలాశయాలలో కలవకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## పోలీసుల, అదికారులు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

బుద్వేల్, మార్చి21(ప్రభాత ఉదయం): 10వ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా అధికారులు,పోలీసులు అప్రమత్తంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు. రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్న 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష నిర్వాహణ సరళిని పరిశీలించారు. వేసవి కాలం అలు నందున విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండ త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉడాలన్నారు. మేయిన్ గేటు వద్ద విద్యార్థులను, విద్యార్థినీలను వేర్వేరుగా తనిఖీ లు చేశాక పరీక్షా కేంద్రంలోకి పంపించాలని పోలీసులకు సూచించారు. పరీక్షా కేంద్రంలో ఎలాంటి లోటుపాట్లు జరుగకుండ చూడాలని చీఫ్ సూపరిండెంట్లు కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి పి.సుశీంద్రరావు తదితరులు పాల్గొన్నారు.




రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి

### కూరగాయలు, పండ్లు ఎక్కువ కాలం

## తాజాగా నిల్వ ఉండే విదంగా చూడాలి

బుద్వేల్, మార్చి21(ప్రభాత ఉదయం) :కూరగాయలు, పండ్లు ఎక్కువ కాలం తాజాగా నిల్వ ఉం దేందుకు అవసరమైన బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ పై పరిశోధనలు అవసరం ఉన్నాయని శ్రీ కొం డా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాలలో శ్రీ గ్రూప్ ఇఫ్ ఇండస్ట్రీస్ తో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మామిడి, జామ, పప్పయి, బత్తాయి, దానిమ్మ పం టల్లో చీడపీడలను నిరోదించేందుకు పండ్ల కవర్లు వాడుతున్నారని, అయితే ఎక్కువ మొత్తంలో కాగితపు కవర్లను వాడటం వల్ల నష్టాలు కూడా ఎదురౌతున్న నేపథ్యంలో దయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ వాడకంతో లాభాలు ఇంకా ఉంటాయని అన్నారు. ప్రతి పంటకు ప్రత్యేకంగా అవరసరమయ్యే రంగులతో కూడిన ప్లాస్టిక్ మల్స్ కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉం దన్నారు. సవత్సరమంతా కూరగాయలు సాగు చేసేందుకు అవసరమైన గ్రీన్ హౌస్లను తక్కువ ఖర్చుతో నిర్మించేందుకు తగిన పరిశోధనలు కూడా చేపట్టాలని శాస్త్రవేత్తలను కోరారు. పీజీ, పీహెచ్డీ విద్యార్థులు సైతం యాంత్రీకరణలో పరిశోధన చేస్తే మేలైన ఫలితాలు ఉం



సదస్సులో పాల్గొన్న డాక్టర్ దండా రాజిరెడ్డి

టాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ భగవాన్, డీన్ డాక్టర్ రాజశేఖర్, పరిశోధనా సంచాలకులు డాక్టర్ లక్ష్మీనారాయణ, రాజేంద్రనగర్, మోజెర్ల ఉ ద్యాన కళాశాలల అసోసియేట్ డీన్ లు డాక్టర్ పోతురాజు ప్రశాంత్, డాక్టర్ పిడిగెం సైదయ్య, ప్రొఫెసర్లు, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

### శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీలో

## సమస్యలను పరిష్కరించాలి

బుద్వేల్, మార్చి21(ప్రభాత ఉదయం) : శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీలో శుక్రవారం సీపీఎం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యదర్శి జె.రుద్రకుమార్ అద్వర్యంలో ఆ పార్టీ నాయకులు పర్యటించారు. రోడ్లు అద్వాన్నంగా ఉ న్నాయని, వాటిని వేయాలన్నారు. కొన్ని చోట్ల నాసిరకంగా రోడ్లు వేస్తు న్నారన్నారు. క్యూరింగ్ సరిగ్గా చేయడం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, కాలే రాజు, అమరావతి, మైసమ్మ, బాలయ్య, కిషోర్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



శివరాం పల్లి వీకర్ సెక్షన్ కాలనిలో అధ్వాన్నమైన రోడ్లను చూపుతున్న సీపీఎం నాయకులు



విశ్వవిద్యాలయంలో ర్యాలీ నిర్వహిస్తున్న బీసీ ఉద్యోగులు, విద్యార్థులు

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ పెంపు హర్షనీయం: బిక్షపతి

### కృతజ్ఞత ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు

రాజేంద్రనగర్, మార్చి 21(ప్రభాత ఉదయం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ పెంపు హర్షనీయమణిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం బీసీ ఉద్యోగుల సంఘం నాయకుడు బిక్షపతి అన్నారు. రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, పి.వి. నరసింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయం , కే.కొండలక్ష్మణ్ బాపూజీ హార్టికల్చరల్ యూనివర్సిటీ సంయుక్తంగా 3 విశ్వవిద్యాలయాలు ఒక విశిష్టమైన బైక్ ర్యాలీ నిర్వహించాయి. బీసీలకు రిజర్వేషన్ పెంపు చేసిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపడం ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశ్యంగా ఉంది. ఈ ర్యాలీలో విద్యార్థులతోపాటు బోధన భోదనేతర సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థుల ఉత్సాహంతో రిజర్వేషన్ పెంపుకు సహకరించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ర్యాలీ బీసీ నినాదాలతో యూనివర్సిటీ లో మారుమోగింది. "బీసీల అభివృద్ధికి బాసటగా తెలంగాణ ప్రభుత్వం", "రిజర్వేషన్ పెంపుతో బీసీలకు న్యాయం", "తెలంగాణ ప్రభుత్వానికి శత శత ధన్యవాదాలు" వంటి నినాదాలతో ఈ ర్యాలీ ముందుకు సాగింది. విశ్వవిద్యాలయాల ప్రతినిధులు భిక్షపతి, డాక్టర్ కవిరాజు, డాక్టర్ సతీష్, లోకేష్, రమేష్, దశరథ్, షరీఫుద్దీన్, చెంచు రామయ్య, సాయికిరణ్ ఉమేష్ లు మాట్లాడుతూ... "బీసీల సామాజిక, విద్యా , ఆర్థిక అభివృద్ధికి ఈ 42% రిజర్వేషన్ పెంపు ఒక చారిత్రక నిర్ణయం అని, ఈ రిజర్వేషన్ పెంపు ద్వారా వెనుకబడిన వర్గాలకు మరిన్ని అవకాశాలు లభిస్తాయి" అని పేర్కొన్నారు. విద్యార్థులు తమ కృతజ్ఞతను వ్యక్తపరుస్తూ, బీసీ వర్గాల అభివృద్ధికి ఈ నిర్ణయం మైలురాయిగా నిలుస్తుందన్నారు. అలాగే భవిష్యత్తులో కూడా బీసీల సాధికారత కోసం మరిన్ని న్యాయమైన నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.



బండారి శంకర్ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## బండారి శంకర్కు సన్మానం

బుద్వేల్, మార్చి21(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ - 2025 అధ్యక్షునిగా నియమితులైన గుడిమల్కాపూర్ పూల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి శంకర్ ను శుక్రవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ సన్మానించారు. పూలే జయంతి ఉ త్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. అన్ని బస్తీలు, కాలనీల నుంచి ఉ త్సవాలకు యువత వచ్చే విదంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో గుడిమల్కాపూర్ పూల మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేశ్, నాయకులు రామక్రిష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.



శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రిజిస్ట్రార్ డాక్టర్ జీఈ సీ హెచ్ విద్యా సాగర్

## సమయపాలన, నిజాయితీలే విజయాలకు సోపానాలు


బుద్వేల్, మార్చి21 (ప్రభాతం ఉధయం): సమయపాలన, నిజాయితీలే వృత్తి పరంగా విజయాలకు దోహదం చేస్తాయని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్ అన్నారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మూడు రోజుల పాటు జరుగుతున్న ఫ్యాకల్టీ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఆర్థిక వనరుల యాజమాన్యం చాలా ముఖ్యమైన అంశమని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 40 మంది ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొంటున్నారు. అధునాతన బోధనా పద్ధతులు, నాయకత్వ లక్షణాలు తదితర అంశాలపై 12 సెషన్లలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ డీన్ అగ్రికల్చరల్ డాక్టర్ కె.ఝాన్సీ రాణి, డీన్ పీజీ స్టడీస్ డాక్టర్ కేబీ ఈశ్వరీ, మానవ వనరుల అభివృద్ధి విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.సురేశ్, కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం. ప్రీతి తదితరులు పాల్గొన్నారు.



కోరని శివ కుమార్ భౌతిక కాయం పై బీజేపీ జెండా కప్పుతున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి

## కోరని శివ కుమార్ మరణం బాధాకరం

బుద్వేల్, మార్చి21(ప్రభాత ఉదయం) : మరణించే వరకు బీజేపీ పార్టీలోనే ఉండి కష్ట సమయంలో పార్టీకి అండగా ఉన్న బుద్వేల్ కు చెందిన కోరని శివకుమార్ మరణం పార్టీకి తీరని లోటని బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం బుద్వేల్ లోని తన నివాసంలో కాలు జారి క్రిందపడి ప్రాణాలు విడిచిన రాజేంద్రనగర్ డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కోరని శివకుమార్ భౌతిక కాయాన్ని శుక్రవారం తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ జెండాను కోరని శివకుమార్ భౌతిక కాయం పై ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. కోరని శివకుమార్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొక్క నర్సింహ్మారెడ్డి, వై.శ్రీధర్, ఎన్.మల్లారెడ్డి, బొక్క బాల్ రెడ్డి, జోగి రవి, పి.మల్లేశ్ యాదవ్. ఎం.కొమురయ్య, జి.బాబురావు, బండారి బాలక్రిష్ణ, అడికె జనార్ధన్, మాగని శివ తదితరులు ఉన్నారు. కొరని శివకుమార్ అంత్యక్రియలు శు క్రవారం జరిగాయి.





దశదినకర్మలో పాల్గొన్న కార్తీక్ రెడ్డి

## కెంచె లలితకు కార్తీక్ రెడ్డి నివాళి

రాజేంద్రనగర్, మార్చి 21 (ప్రభాత ఉదయం) మైలార్ దేవ్ పల్లి డివిజన్ భారత రాష్ట్ర సమితి పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు యాదగిరి భాస్కర్ అమ్మమ్మ కెంచె లలిత ఇటీవల పరమపదించారు. శుక్రవారం ద్వాదశ దిన కర్మ మార్కండేయ నగర్ లోని స్వగృహం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డి పాల్గొని కీర్తిశేషులు కెంచె లలిత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించార. ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్ కురుమ, బిఆర్ఎస్ నాయకులు రాము యాదవ్, రాజేష్ యాదవ్, రాఘవేందర్ యాదవ్, మైసిరెడ్డి, రమేష్ ముదిరాజ్, అరుణ్ ముదిరాజ్, అశోక్, కార్యకర్తలు, కెంచె నర్సింహా, బాలమణి, లావణ్య, అరుణ, సరిత, కవిత, రామ స్వామి నర్సింగ్ రావు, నాగేందర్, శ్రీను, మల్లేష్, నవీన్, శశిరాజ్, విజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



బుద్వేల్ చౌరస్తాలో నినాదాలు చేస్తున్న పారిశుధ్య కార్మికులు

## పారిశుధ్య కార్మికులకు నెలకు రూ.26 వేలు వేతనంగా చెల్లించాలి

బుద్వేల్, మార్చి21 (ప్రభాత ఉదయం) పారిశుధ్య కార్మికులకు నెలకు రూ.26వేల చొప్పున చేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తు ఈ నెల 24వ తేదీన రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ముందు ఏఐటీయుసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించన్నుట్లు ఏఐటీయుసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం బుద్వేల్ చౌరస్తాలో పారిశుధ్య కార్మికులతో కలసి తమ హక్కుల సాధనకోసం ఉ ద్యమించాల్సిన అవసరం ఉందని కార్మికులకు సూచించారు. నిరసన కార్యక్రమంలో పారిశుధ్య కార్మిక సంఘాల నాయకులు కె. అనిల్ కుమార్, నర్సింహ్మా, రమేశ్, ఇందిరమ్మ, శాంతమ్మ లు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా యువ ఉత్సవం





గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి21(ప్రభాత ఉదయం)గద్వాల పట్టణంలోని ఎం ఏ ఎల్ డి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆడిటోరియం నందు శుక్రవారం భారత ప్రభుత్వము యువజన సర్వీసులు క్రీడల మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్రం వారు నిర్వహించిన యువ ఉత్సవం 2025 ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కలందర్ భాష మాట్లాడుతూ... ప్రతి యువతీ యువకులు దేశం కోసం దీక్షిత్ భారత్ 2047డెవలప్మెంట్ కోసం అందరూ ప్రతి యువత తమ యొక్క తెలివితేటలను ప్రదర్శించి ప్రపంచంలోనే భారతదేశం అగ్రగామి దేశంగా ఎదగాలని అభిప్రాయపడినారు. అలాగే పాలమూరు యూనివర్సిటీ పీజీ సెంటర్ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ యువతి యువకులు చదువుతోపాటు ఆటలు పాటలు తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని జిల్లా స్థాయిలోనే గాక రాష్ట్రస్థాయి దేశస్థాయిలో మన పాలమూరు కీర్తి ప్రతిష్టలు ప్రదర్శించాలని అన్నారు. అలాగే జిల్లా యువజన అధికారి కోట నాయక్ మాట్లాడుతూ ప్రతి యువత సమాజ శ్రేయస్సు కోసం భారతదేశము ప్రపంచంలోనే గర్వపడే దేశంగా అవతరించాలని వీక్షిత్ భారత్ 2047 మన కీర్తి ప్రతిష్టలను అప్పటికి ముందు ఉంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్లు అనిల్ గౌడ్ మరియు రాజేంద్ర కుమార్ , కళాశాల అధ్యాపక బృందం మరియు వివిధ కళాశాల నుంచి వచ్చిన యువతి యువకులు పాల్గొన్నారు.



## పంతంగి రాజ్ భూపాల్‌ను సన్మానించిన బుక్క వేణుగోపాల్

శంషాబాద్, మార్చి 21( ప్రభాత ఉదయం) భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ శాలువాతో సత్కరించి బొకే అందజేశారు . తన చిరకాల మిత్రుడు రాజభూపాల్ కు జిల్లా అధ్యక్ష పదవి కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంతో పాటు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో పార్టీ పటిష్టంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నానవల్ల కుమార్ యాదవ్ , నర్కుడ మాజీ సర్పంచ్ సునిగంటి సిద్దులు , బిజెపి మండల ఉపాధ్యక్షులు బూరుకుంటా సంజీవ , బిజెపి నాయకులు బూరుకుంటా గోపాల్ , ఎలాగని నగేష్ గౌడ్ , సంతోష్ గౌడ్ ,బొమ్మ నర్సింహా ,మెండే కుమార్ యాదవ్ , కనకమామిడి కిట్టు ,పర్వతం వినోద్ ,దిరిశల నాగేశ్వర్ రావు ,పొగాకు రామకృష్.,బూరుకుంటా భాస్కర్ ,నాగమల్లి శేఖర్ , మెడిబాయ్ శ్రీనివాస్. ,కుమ్మరి భాస్కర్ గారు,నీరటి కుమార్ ,మంచే శ్రీను,కర్రే నర్సింహా, తెలుగు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి



కూకట్‌పల్లి, మార్చి 21 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గంలో కెపిహెచ్బి ఏడవ ఫేస్ లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవానికి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ముఖ్య అతిధులకు హాజరై మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో మహిళలను కోటీశ్వరాలను చేసే దిశగా అడుగులు వేస్తున్న రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళు _న్నామని అన్నారు. బండి రమేష్ మాట్లాడుతూ ఈ క్యాంటీన్ నిర్వహిస్తున్న యమునా వారి టీం కి అభినందనలు తెలియజేశారు. ఇలాంటివి రాబోయే కాలంలో మరెన్నో ప్రారంభించాలని మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ డి సి సెంట్రల్ కమిటీ సెక్రటరీ కరుణాకర్ నాయుడు, పుష్ప రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవరావు, మేకల మైకల్ డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, రేష్మ, సంధ్య, పొన్నం రజిత, జోజమ్మ, బండి సుధా, లక్ష్మి అరవింద, పొడుగు అప్పారావు, నజీర్, అక్బర్, శివ చౌదరి, రమణ, కూకట్పల్లి క్రిస్టియన్ మైనార్టీ కోఆర్డినేటర్ క్రిస్టోఫర్, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, కృష్ణారెడ్డి, గిరి నాయుడు, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

కూకట్‌పల్లి, మార్చి 21 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చిట్టి రెడ్డి శ్రీధర్ పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాపిరెడ్డి నగర్ లో కాలనీ నాయకులు, అభిమానుల మధ్య చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా భారీ ఎత్తున కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుని ప్రార్ధించారు. కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా ఎన్నో వడదడుగులు ఎదుర్కొంటూ వస్తున్న చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డిని అభినందిస్తూ, మరెన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు. రానున్న కార్పొరేటర్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లకు గెలుపు దిశగా కృషి చేయాలని అన్నారు.



## ముమ్మరంగా సాగుతున్న ఉపాధి హామీ పనులు

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి21(ప్రభాత ఉదయం)మండల పరిధిలోని 28 గ్రామ పంచాయతీలలో ఉపాధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గురువారం మండలంలో 1,261 మంది కూలీలు పనులకు హాజరయ్యారని ఏపీవో విజయలలిత తెలిపారు. వ్యవసాయ పనులు ఉన్నప్పటికి కూలీలు ఉపాధి పనులకు పెద్ద ఎత్తున హాజరవుతున్నారు. రోజు వేతనం రూ. 257 ఇస్తూ వారానికి కూలీ సొమ్ము బ్యాంకు ఖాతాలో జమ చేస్తుండడంతో ఆసక్తి చూపుతున్నారు. కూలీలు ఉదయం, సాయంత్రం సమయంలో పనులు చేసుకుంటూ ఆదాయం పొందుతున్నారు.

## 10వ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పి టి. శ్రీనివాస రావు



గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి21(ప్రభాత ఉదయం) పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా గద్వాల జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు శుక్రవారం జిల్లా కేంద్రం లోని పరీక్షలు జరుగుతున్న విశ్వేశ్వరయ్య మెమోరియల్ హైస్కూల్ , ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కేంద్రాలను సందర్శించి పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ కూడా ఏలాంటి లోపాలు ఉండకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం అని, పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించాలి అని పోలీసు అధికారులను ఆదేశించారు. అలాగే పరీక్షా కేంద్రాలలోనికి సెల్ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదని , దగ్గర్లో ఉన్న జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లను పరీక్ష పూర్తి అయ్యేంతవరకు మూసి ఉంచే విధంగా సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎస్పి వెంట డి.ఎస్పి వై మొగిలయ్య , పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ ఉన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బెషరత్‌గా గాదరి కిషోర్ క్షమాపణలు చెప్పాలి: చిరుమర్తి రాజు



కూకట్‌పల్లి, మార్చి 21 (ప్రభాత ఉదయం) సూర్యాపేట లో జరిగిన బిఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో తుంగతుర్తి మాజీ శాశన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ మా ప్రజా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ ఉద్దేశించి నోటికీ వచ్చినట్లు బూతులు మాట్లాడిన కిషోర్ వెంటనే ముఖ్యమంత్రి కి బేశరత్ గా క్షమాపణ చెప్పాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రేస్ కమిటీ రాష్ట్ర నాయకులు చిరుమర్తి రాజు డిమాండ్ చేసారు. ఇంకా అధికారంలో ఉన్న అహంకారం తో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారని, తుంగతుర్తి లో నిన్ను బొంద పెట్టిన ఇంకా సిగ్గులేదని హెడ్డవా చేసారు. మీ వల్లనే మీ పార్టీ నీ చిదరించుకున్నారని అని అన్నారు. ఇంకోసారి మా ముఖ్యమంత్రి పైన పిచ్చి మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోం అని, నాలుక చీరెస్తాం అని హెచ్చరించారు. మీ నాయకులకు మీకు మతిస్థిమితం లేక ఎం మాట్లాడుతున్నారో అర్థం అవ్వటం లేదు అని వెంటనే పిచ్చి ఆసుపత్రి లో చేరాలని కోరారు.



### విదేశీ విద్యకు ఎంపికైన పద్మశాలి

## ముద్దుబిడ్డ అక్కల ప్రియాంక



గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి21(ప్రభాత ఉదయం) గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహాయ సహకారంతో బీసీ వర్గ చేనేత కార్మిక కుటుంబానికి చెందిన పద్మశాలి ముద్దుబిడ్డ అక్కల ప్రియాంక మహాత్మ జ్యోతిబా పులే విదేశీ విద్య పథకంలో ఉన్నత చదువులకు ఎంపిక.......వెనకబడిన వర్గాలోని పేదవాళ్లకు మహాత్మ జ్యోతిబా పూలే విదేశీ విద్యా పథకం ఒక వరం. విదేశాల్లో పీజీ కోర్సులు చదివేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచి వెనుకబడిన వర్గాలకు చెందిన 60 మంది విద్యార్థులను సెలక్షన్ చేయగా జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణా పద్మశాలి కులానికి చెందిన చేనేత కార్మికుడు అక్కల శాంతారాం కుమార్తె అక్కల ప్రియాంక విదేశీ విద్య పథకం కింద సెలక్షన్ కావడం సంతోషం వెలిబుచ్చారు. గద్వాల ఎమ్మెల్యే సహాయ సహకారంతో మహాత్మ జ్యోతిబాపూలే ఓవర్సీస్ విద్యానిధి బీసీ వర్గాలకు విదేశీ విద్య పథకం కింద సీటు రావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి ధన్యవాదాలు . న్యూయార్క్ లో మాస్టర్ ఆఫ్ సైన్స్ రెండు సంవత్సరాల కోర్స్ పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున 20 లక్షలు స్కాలర్షిప్ ప్రభుత్వం భరిస్తున్నందుకు నాలాంటి బీద, బడుగు, బలహీన వర్గాల బిసి కులానికి చెందిన చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారికి పై చదువులకు విదేశాలలో చదవడానికి చేయూతనిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి ధన్యవాదాలు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, బీద కులాలకు చేయూతనిచ్చే నాయకుడు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అని విద్యార్థిని అక్కల ప్రియాంక తెలిపారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు





గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి21(ప్రభాత ఉదయం)పదోతరగతి పరీక్షలు జిల్లాలో శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు 7,663 మంది ఉన్నారు. వీరికోసం జిల్లాలో 40 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం జరిగిన పరీక్షలకు 7,625 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 38 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలల్లోకి అనుమతించే ముందు వారిని తనిఖీలు చేసి పంపించారు. దీంతో ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ ధరించిన విద్యార్థుల చేతి నుంచి వాటిని తొలగించి పరీక్షా కేంద్రంలోకి పంపించారు. పరీక్షా కేంద్రాల వద్ద 163 సెక్షన్ విధించడంతో పాటు పరీక్షా కేంద్రాలకు సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా జిల్లా పరీక్షల విభాగం అధికారి ఆధ్వర్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లను చేశారు.



## ఏజిపి మునగారి కృష్ణను సన్మానించిన జర్నలిస్ట్ సంఘాల నేతలు

కొత్తకోట, మార్చి 21(ప్రభాత ఉదయం) వనపర్తి జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో నూతనంగా ప్రభుత్వ ఏజీపీగా నియమింపబడిన న్యాయవాది మునగారి కృష్ణ ను జర్నలిస్టు సంఘాల నాయకులు దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఎస్ పి అనిల్ కుమార్ వనపర్తి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు సీనియర్ జర్నలిస్ట్ చీర్ల ఎల్ల స్వామి సీనియర్ పాత్రికేయులు విజయ్ కుమార్ లు వనపర్తి జిల్లా కోర్టు సముదాయం ఆవరణలో ఉన్న ఆయన ఛాంబర్ లో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు ఖానాపురం అంజయ్య జనంపల్లి మిద్దె రాకేష్ లు పాల్గొన్నారు




'ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా..'

-రూప

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608